


**నైలునది:** ఏళ్ల తరబడిగా సామ్రాజ్యాలనేలే చక్రవర్తులనూ, వారి ప్రేమలనూ కాంక్షలనూ, ఎన్నో నాగరికతల అభివృద్ధినీ పతనాన్ని నిశ్శబ్దంగా గమనిస్తూ తన ఎడతెగని గమనాన్ని ఆపకుండా ముందుకు సాగుతోంది. ఒకొక్కప్పుడు మనిషి పోకడలకూ, నమ్మకాలకు విస్తుపోయి, అలిగి పొంగి ముంచివేస్తూ, మరొకప్పుడు అతని ప్రేమకూ ఆర్తికీ మెచ్చి ఆగి వరాలిస్తూ మంద్రంగా అడుగులు వేస్తోంది.


దూరంగా అనంతమైన ఇసక సముద్రంలో, మానవ చరిత్రలోనే మిస్టరీగా మిగిలిపోయిన పిరమిడ్స్ విస్తారంగా పరచుకొని వున్నాయి. పిరమిడ్స్‌కి సుమారు అర కిలోమీటరు దూరంలో ఒంటరిగా, సింహపు శరీరం మనిషి తలతో బ్రహ్మాండమైన ఎత్తులో కూర్చుని వుంది స్ఫింక్స్.

* * *

కైరో నగరపు వీధుల్లో మెత్తగా జారిపోతోంది నీలేష్ ప్రయాణి

# ది స్ఫింక్స్

శ్రీదేవి వర్షిణి



స్తున్న కారు. దాదాపు ఐదువేల సంవత్సరాల నాటి పురాతన సంస్కృతిని, ఇరవై ఒకటో శతాబ్దపు నాగరికతలను కలగలుపుగా తనలో ఇముడ్చుకున్న నగరం ఎంతో చిత్రంగా వుంది. ఓ నెలరోజులపాటు తాను ఇక్కడే కదా వుండేది అన్న ఊహే నీలేష్‌కి ఎంతో ఆనందం కలిగిస్తోంది. ''ది కల్చర్స్ అండ్ ది రెలిజియన్స్ ఆఫ్ ది వరల్డ్'' అన్న టాపిక్‌తో ఈజిప్టులో జరగనున్న ఇంటర్నేషనల్ కాన్ఫరెన్స్‌కు ఇండియా నుండి సెలక్ట్ అయ్యాడు నీలేష్‌చంద్ర. దాదాపు నూటయాభై దేశాల నుంచి వచ్చే మేధావివర్గం వారి మత ఆచారాలను, సంస్కృతులనూ రిప్రజెంట్ చేస్తూ ఈ కాన్ఫరెన్సులో పాల్గొనబోతున్నారు.

కారుని హైవే నుంచి దారి మళ్ళించాడు డ్రైవర్. యూనివర్సిటీ కాంపస్ కావడంతో స్లోగా డ్రైవ్ చేస్తున్నాడు. నల్లటి నలుపు, లావు పెదవులు, చప్పిడి ముక్కుతో దిట్టంగా వున్నాడా ఆఫ్రికన్ బ్లాక్. ఏర్‌పోర్ట్‌లో విష్‌చేసి నీలేష్‌ని యూనివర్సిటీ కాన్ఫరెన్స్ సైటుకి తీసుకువెళ్ళడానికి నియమించబడ్డ ఛాఫర్‌గా పరిచయం చేసుకొన్నాడు. అంతకంటే ఎక్కువగా ఏమీ మాట్లాడలేదు. కాంపస్ దారుల్లో ప్రయణిస్తున్న కారు కొద్దిసేపట్లోనే అధునాతనంగా నిర్మించబడిన ఓ భవనం ముందు ఆగింది. యూనివర్సిటీ గెస్ట్‌హవుస్ అన్న పెద్ద అక్షరాలు ఇంగ్లీష్, అరబిక్‌లో రాసి వున్నాయి. లగేజ్‌ని నీలేష్‌కి ఎలాట్ చేసిన రూమ్‌కి తీసికెళ్ళడానికి సహాయం చేసి 'ఇంకొక్క మాట కూడా మాట్లాడకుండా స్వచ్ఛంగా నవ్వుతూ సెలవు తీసుకొన్నాడు ఆ ఛాఫర్.

జెట్ లాగ్‌తో తల భారంగా వుండడంతో దాదాపు అరగంటకి పైగానే షవర్ బాత్ చేశాడు నీలేష్. తెల్లని లాల్చీ పైజామా ధరించి డైనింగ్ హాల్‌కి వెళ్ళేటప్పటికి టైమ్ రాత్రి ఎనిమిది గంటలు కావస్తూంది. డైనింగ్ హాల్ చాలా పెద్దది. ఒక మూల అంతగా రష్‌లేని చోట టేబుల్ చూసుకొని కూర్చున్నాడు. చాలా టేబుల్స్ దగ్గర అప్పటికే వివిధ దేశాలను రిప్రజెంట్ చేస్తూ వచ్చిన ప్రొఫెసర్స్ కూర్చుని వున్నారు. వివిధ భాషలు మాట్లాడుతూ వివిధ వేషధారణలతో వున్న మనుషులతో విచిత్రంగా, కొత్తగా వుంది వాతావరణం. తెల్లవారు, నల్లవారు, చైనీస్, బుద్ధిస్ట్స్, యూదులు, మిడిల్ ఈస్ట్ నుంచి వచ్చిన ఇస్లామ్ మతస్థులు అందరూ తమ తమ భేదాలను మరచి ఆనందంగా కలిసిపోయి కనిపిస్తున్నారు. యూనిఫార్మ్స్‌తో వున్న స్టీవార్డ్స్ అత్యంత మర్యాదతో ఆర్డర్స్ తీసుకొంటున్నారు. బ్రెడ్ అండ్ ఆమ్లెట్, ఆరెంజ్ జ్యూస్ ఆర్డర్ చేసి అందర్నీ పరికిస్తూ చుట్టూ చూస్తూ కూర్చున్నాడు. ఆరడుగుల ఎత్తులో వుంటాడు నీలేష్. విశాలమైన నుదురు, జ్ఞానంతో వెలుగుతున్న కళ్ళు, ఆత్మవిశ్వాసంతో మెరుస్తున్న ప్రశాంతమైన ముఖంతో ఒక యోగిలా కనిపిస్తాడతను. డిన్నర్ వచ్చింది. అందమైన ప్లేట్లలో సర్వ్ చేసి వెళ్ళిపోయాడు స్టీవార్డ్. నెమ్మదిగా తినడం ఆరంభించాడు.

''ఎక్స్‌క్యూజ్‌మీ'' ఘాటైన గులాబీల పరిమళం అతన్ని చుట్టుముట్టింది.

తలెత్తి చూశాడు నీలేష్. కళ్ళు మిరుమిట్లు గొలుపుతూ ఎదురుగా నిలబడి ఉందొక యువతి.

''మే ఐ సిట్ హియర్?''

''ఓ! యూ ఆర్ వెల్‌కమ్''

''థాంక్యూ'' ఎదురుగా వున్న చైర్‌లో కూర్చుందామె.

తెల్లని పల్చని స్లీవ్‌లెస్ షర్ట్‌ని బ్లూ జీన్స్‌లోకి టక్ చేసిందామె. రాగి రంగు జుట్టు భుజాల వరకు వత్తుగా పరచుకొని వుంది. రాగి రంగు కళ్ళూ, కళ్ళలో అనంతమైన, ఏదో తెలియని విలక్షణమైన మెరుపు.

ఆమెతో పరిచయానికి తహతహలాడాడు నీలేష్.

''యువర్ గుడ్ నేమ్ మిస్?''

''అయామ్ రుబియా''.

''చాలా అందమైన పేరు. ఏ దేశం నుంచి వచ్చారు?''

''పాకిస్థాన్''.

అంతే గతుక్కుమన్నాడు నీలేష్. కాని బయటికి ఏ భావమూ కనపడనీయకుండా తన పరిచయం చేసుకున్నాడు. ఆమె కూడా అతడు భారతీయుడు అనగానే ఒకవిధమైన బ్లాంక్ ఎక్స్‌ప్రెషన్ ఇచ్చింది. అయినా తేరుకున్నట్లుయి జనరల్‌గా కాన్ఫరెన్సు గురించి, ఈజిప్టు దేశం గురించి చక్కటి ఇంగ్లీష్‌లో మాట్లాడుతోంది. ఏ లండన్, లేక అమెరికన్ యూనివర్సిటీలో చదువు సాగించిందో అనుకుంటూ చుట్టూ చూశాడు. అంత పెద్ద డైనింగ్ హాల్‌లో చాలా టేబుల్స్ దగ్గర ఛైర్స్ ఖాళీగా వున్నాయి, అవన్నీ వదిలిపెట్టి ఆమె తన వద్దకు రావడం అతనికి గర్వంగా అనిపించింది. అంతేగాకుండా తన గురించి ఇంకా తెలుసుకోవడానికి ఇష్టపడుతున్నట్లుగా అనిపిస్తోంది.

జనరల్‌గా విషయాలు చాలా మాట్లాడుకుంటూ నెమ్మదిగా డిన్నర్ ముగించారు. ఇక రూమ్ వెళ్ళడానికి బయలుదేరుతుంటే ఆమె కూడా అతనిని అనుసరించింది. ఆమె పక్కనే నడుస్తుంటే గులాబీ పరిమళం మరింత ఘాటుగా అతన్ని కమ్ముకుంటోంది.

''మీ రూమ్ నంబర్ ఎంత?'' అడిగాడు నీలేష్.

మనసు దేనిమీద లగ్నం కావట్లేదు. లేచి తలుపు తీసుకొని బయటికి వచ్చాడు. ఎదురుగా సిక్స్ నాట్ వన్. రుబియా ఏం చేస్తుందో! అనాలోచితంగా ఆమె రూమ్ డోర్ నాక్ చేశాడు. లోపల్నుంచి అలికిడి లేదు. రుబియా నిద్రపోతూ వుంటుందా? ఈసారి కాస్త బలంగా తలుపు తట్టాడు. లోపల అడుగుల చప్పుడు.

''సిక్స్ నాట్ వన్''.

''ఓ! అది కరెక్టుగా నా రూమ్ ఎదురుగా వుంటుంది. మనిద్దరి రూమ్‌లూ ఎదురెదురుగా ఒకే ఫ్లోర్‌లో''. నవ్వుతూ అన్నాడు నీలేష్.

సమాధానంగా మనోహరంగా నవ్విందామె.

రూమ్ సమీపిస్తుంటే ''గుడ్‌నైట్'' అంటూ సెలవు తీసుకుంది.

''గుడ్‌నైట్'' ఎంత అందంగా అన్నది ఆ మాటల్ని! ఎంత అందమైన నవ్వు. ఎంత అందమైన రూపం!

* * *

కాన్ఫరెన్స్ ఇనాగరల్ ఫంక్షన్ గ్రాండ్‌గా సెలిబ్రేట్ అయ్యాక రెండవ రోజు నుంచి పేపర్ ప్రెజంటేషన్స్ మరియు స్పీచ్‌లు మొదలయ్యాయి. మొదటగా సీనియర్ ప్రొఫెసర్స్‌కి అవకాశం ఇచ్చారు. రుబియా, నీలేష్‌లిద్దరూ కాన్ఫరెన్స్ హాల్‌లో పక్కపక్కనే కూర్చున్నారు. సెషన్సన్నీ మిస్ కాకుండా జాగ్రత్తగా మొత్తం నోట్స్ తయారు చేసుకుంటున్నారు. డైనింగ్ హాల్‌లోనూ వారిద్దరూ రోజూ అదే టేబుల్ దగ్గర కలవడం జరుగుతోంది. ఎవరికి వారు, వారి వారి మత ప్రాంతీయ తత్వాలు, వాటి మీద వారికున్న బలీయమైన అభిప్రాయాలు బయటపడకుండా జాగ్రత్తగా వుంటున్నారు. ఓ సాయంత్రం ఇద్దరూ కలిసి కైరో నగరమంతా తిరిగి షాపింగ్ చేశారు. వారిద్దరికీ తెలుసు, వారిద్దరి మధ్యనున్న ప్రాంతీయ మత తత్వాలు ఎంతో అభేద్యమైనవని, కాని వారిద్దరి మధ్య వారికే తెలియని ఏదో ఆకర్షణ రోజురోజుకూ బలపడసాగింది. ఒకరినొకరు కలవకుండా వుండలేకపోతున్నారు. రోజులు గడుస్తున్నాయి.

పదిహేనవ రోజు కాన్ఫరెన్స్‌లో నీలేష్ పేపర్ ప్రజంట్ చేయాల్సి వుంది. అంతా ప్రిపేర్ అయి, పేపర్‌ని ఒకటికి పదిసార్లు చదువుకొన్నాడు. కొద్దిసేపు ధ్యానం చేసి కాన్ఫరెన్స్ హాల్‌కి వెళ్ళాడు. హిందూమతం ఒక జీవనశైలి అని, పరమత సహనంతో అందరు దేవుళ్ళూ ఒకటే కానీ మార్గాలు వేరు అని ప్రబోధించేది ప్రపంచంలో హిందూత్వమొక్కటేనని ప్రారంభించి, హిందూ పురాణాలు, గాథలు మానవునికి ఎలాంటి దారి చూపుతాయో సైంటిఫిక్ యుగంలో హిందూత్వం ప్రబోధించే యోగ, ధ్యానం, ప్రాణాయామం లాంటివి మనిషి ప్రశాంత జీవనానికి ఎలా బాటలు వేస్తాయో తెలుపుతూ తన ప్రజంటేషన్ ముగించాడు. చాలావరకు హాల్ చప్పట్లతో మునిగిపోయింది. డయాస్ దిగి వస్తూ క్రీగంట రుబియాను గమనించాడు. ఆమె హర్షం వ్యక్త చేయలేదు సరికదా సీరియస్‌గా ఆలోచిస్తూ వుండిపోయింది. ఎక్కడో ముల్లు గుచ్చినట్టు బాధపడ్డాడు నీలేష్.

అంతర్జాతీయ వేదికపై భారతీయత, హిందూత్వం గురించి బాహాటంగా చెప్పాలని ఎదురుచూసిన అతనికి ఈ అవకాశం రావడం ఎంతో అదృష్టంతో కూడుకున్నది. అంతేగాక ఎంతో కాలంగా పురాతన నాగరికతలకు నెలవైన ఈజిప్టును దర్శించాలని అతని కోరిక. ఇపుడు ఈ రెండు కోరికలు తీరాయి. కానీ పూర్తిగా ఈ ఆనందాన్ని అనుభవించే స్థితిలో అతడు లేడు. రుబియా అతనిని అభినందించలేదు. అందుకు ఇంతగా ఎందుకు బాధపడుతున్నాడో అతనికే అర్థం కావడం లేదు. ఈ ఆకర్షణ ఏమిటి? ఇండియాలో ఎంతోమంది అందగత్తెలతో అతనికి పరిచయం వుంది, కానీ ఎవరూ అతనిని ఇంతగా కదిలించలేదు. అన్యమనస్కంగానే ఆరోజు సెషన్స్‌లో పాల్గొని రూమ్‌కొచ్చాడు. బెడ్‌మీద వాలగానే ఎన్నో ఆలోచనలు అతన్ని చుట్టుముట్టాయి. అట్లా ఆలోచిస్తూనే నిద్రలోకి జారుకున్నాడు.

అతడు మళ్ళీ నిద్ర మేల్కొనే సరికి సమయం రాత్రి పదకొండు గంటలు కావస్తోంది. డైనింగ్ హాల్ క్లోజ్ చేసి వుంటారు. అయినా అంతగా ఆకలిగా అనిపించట్లేదు. కొంచెం ఫ్రెష్ అవుదామని స్నానం చేసి నైట్‌డ్రెస్ వేసుకొన్నాడు. మనసు దేనిమీద లగ్నం కావట్లేదు. లేచి తలుపు తీసుకొని బయటికి వచ్చాడు. ఎదురుగా సిక్స్ నాట్ వన్. రుబియా ఏం చేస్తుందో! అనాలోచితంగా ఆమె రూమ్ డోర్ నాక్ చేశాడు. లోపల్నుంచి అలికిడి లేదు. రుబియా నిద్రపోతూ వుంటుందా? ఈసారి కాస్త బలంగా తలుపు తట్టాడు. లోపల అడుగుల చప్పుడు. తలుపు ఓరగా తీసి ఎవరూ అన్నట్లు చూసింది రుబియా

''మే ఐ కమిన్?''

''ఓ! ష్యూర్''

"సారీ, మిమ్మల్ని డిస్టర్బ్ చేసినందుకు".

"దట్స్ ఓకే, నేను కూడా ఎందుకో ఈరోజు ఒంటరితనం అనుభవిస్తున్నాను."

"కారణం?"

"ఏమో? జీవితంలో ఏదో దొరికింది చేజారినట్టు అన్పిస్తోంది".

రూమ్‌కి వెనకవైపు డోర్ తెరిచే వుంది. కొద్దికొద్దిగా పల్చటి వెన్నెల బాల్కనీలోకి పడుతూ వుంది. ఇద్దరూ రూమ్‌లో కూర్చోకుండా బాల్కనీలోకి వెళ్ళి నిలబడ్డారు. వెన్నెల వాన కైరో నగరం మీద మంద్రంగా కురుస్తోంది. దూరంగా ఎక్కడో కనిపిస్తున్న పిరమిడ్స్ ఆ వెన్నెలలో తడుస్తూ మరింత మిస్టీరియస్‌గా అనిపిస్తున్నాయి. నీలేష్ రుబియాలిద్దరూ ఒకరినొకరు ఆనుకొని రైలింగ్‌కి దగ్గరగా నిలబడ్డారు.

"నీలేష్ ఆ పిరమిడ్స్‌నీ, ఆ పక్కనే వున్న స్ఫింక్స్‌నీ చూడు. వాటిని చూడాలని నేను ఎప్పుడూ కలలు కనేదాన్ని తెలుసా?" అంది రుబియా. చిన్నగా నవ్వాడు నీలేష్. "నేను కూడా, ఊహ తెలిసిన దగ్గర్నించి స్ఫింక్స్ గురించీ, ఈజిప్టు గురించీ, పిరమిడ్స్ గురించీ ఎన్ని బుక్స్ చదివానో లెక్కేలేదు. జీవితకాలంలో ఎప్పుడో ఒకప్పుడు ఈ ప్రదేశానికి రావాలని గాఢంగా కోరుకొనేవాడ్ని" అన్నాడు.

ఆమె వెళ్ళి రూమ్‌లో బ్రైట్‌గా వెలుగుతున్న లైట్ ఆఫ్ చేసి వచ్చింది. ఇప్పుడు బాల్కనీ అంతా వెన్నెల వెలుగు తప్ప మరేమీ పడడం లేదు. ఆమె నెమ్మదిగా కదిలి కార్నర్‌లో వున్న కేన్ ఛైర్‌లో కూర్చుంది. తెల్లని ట్రాన్స్‌పరెంట్ నైటీలో వీనస్ దేవతలా వుంది రుబియా. ఆమె అతనివైపు గాఢంగా చూస్తూ వుంటే, తెలియని మత్తు ఏదో ఆమె కళ్ళలోంచి జారి అతనిని ఆవరిస్తోంది. అంత విలక్షణమైన అందాన్ని అతడు ఎప్పుడూ చూసివుండడు. దగ్గరగా వెళ్ళి ఆమె ముందు మోకాళ్ళమీద కూర్చున్నాడు. రెండు చేతులనూ ఆమె చుట్టూ వేసి, ఆమె కళ్లలోకి చూశాడు. ఆమె అభ్యంతరపెట్టలేదు. వెన్నెల వారిద్దరి శరీరాల మీద పడి, రిఫ్లెక్ట్ అయి మళ్ళీ వెనుకకు జారుతోంది.

"రుబియా, ఐ లవ్ యూ" అన్నాడు నీలేష్.

"....."

"వాట్ రుబియా నీ సమాధానం ఏమిటి?"

"నీలేష్..."

"చెప్పు రుబియా డోంట్ యూ లవ్ మీ?"

"నీలేష్ నేను ముస్లిమ్, నీవు హిందువు, డు యూ థింక్ వియ్ కెన్ గెట్ మారీడ్ అండ్ లివ్ టుగెదర్?"

"ప్రేమ గొప్పది రుబియా. మతాలు, భాషలు అడ్డురావు."

"నువ్వు నా పరిస్థితిని అర్థం చేసుకోవట్లేదు నీలేష్. నేను ఒక హిందువుతో జీవితం గడపలేను" పెదవులు నొక్కుకుంటూ వుండిపోయిందామె.

మ్రాన్పడి పోయాడతను. చాలాసేపు ఏమి మాట్లాడకుండా వుండిపోయాడు.

ఇంతలో ఏదో ఆవేశం కమ్ముకున్నట్లుగా లేచి నిలబడ్డాడు.

"ఓ.కె. నేను నా మతాన్ని మార్చుకొని, నీ మతంలోకి మారితే అప్పుడయినా నన్ను ప్రేమిస్తావా?" అతని గొంతు రుద్ధమైంది.

గుడ్లప్పగించి అతన్నే చూస్తుండిపోయింది రుబియా.

"నిజంగా నీకోసం నేను నా పేరునూ, మతాన్ని మార్చుకొంటాను. నీవు లేకపోతే బతకలేను. నన్ను ఇంకా చంపకు. సే యూ లవ్ మీ" ఉద్వేగంతో వూగిపోతూ ఆమె ముందు కూర్చుని, ఒడిలో తల వుంచి ఆమెని గట్టిగా హత్తుకున్నాడు. నిముషాలు గడిచాయి. ఆమె అతని తల నెమ్మదిగా పైకెత్తి అతని కళ్ళలోకి చూసింది. అంతు తెలియని ఆరాధనతో నిండివున్నాయి ఆ నయనాలు. తలవొంచి అతని నుదురు, కళ్ళూ, బుగ్గలూ ఆర్తిగా ముద్దాడింది.

వెన్నెల వాన మరింత చిక్కనయింది. ఆ వెలుగులో వారి శరీరాలు పాలరాతి శిల్పాలా అన్నట్టుగా మెరిసిపోతున్నాయి. టైమ్ ఎంతయిందో తెలియదు. నీలేష్ పైకి లేచి, ఆమె నడుం వొంపులో చెయ్యుంచి గుండెలకు హత్తుకుంటూ పైకి లేపాడు. చిన్నపిల్లలా అతనిని కరుచుకుపోయిందామె. రూమ్‌లోకి నడిచి బెడ్‌మీద పడుకోపెట్టాడు. వత్తుగా వున్న జుట్టు విడివడి ఆమె మొహాన్ని కప్పుతూ భుజాల మీద పరచుకొంది. నైటీ అస్తవ్యస్తంగా చెదిరిపోయింది. "నీలేష్ ఐ లవ్ యూ" – అంటూ అతన్ని కౌగిలించుకుంది. ఆమెను ఆసాంతం నగ్నంగా మార్చి ఆ అద్భుత సౌందర్యానికి అప్రతిభుడై, ఒక్క క్షణం ఏమీ తోచనట్టు అలాగే ఆగిపోయాడు. ఆమె అతనిని గైడ్ చేస్తూ ప్రోత్సహించింది. వెన్నెల తన లేత వేడి రంగును పొడలు పొడలుగా కదులుతున్న వారి శరీరాల మీద అటూ ఇటూ ఆడిస్తూ వెలుగుల జిలుగులు పూయించింది.

**మన ప్రేమకూ, పెళ్ళికి మత విషయాలు అడ్డురావు. నువ్వు నీ మతాన్ని ఆచరించవచ్చు. నన్ను కూడా నాకు నచ్చిన దారిలో నడవనియ్యి. అదే 'బాంబే' సినిమాలో లాగా. మణిరత్నం అని ఇండియాలో గొప్ప డైరెక్టర్, నీకు చూపిస్తాలే ఆ సినిమా... దీనివలన మనిద్దరమూ పోగొట్టుకొనేది ఏమీ లేదు**

* * *

తెల్లవారు ఝామున ఎప్పుడో మెలకువ వచ్చింది నీలేష్‌కు. రుబియా నుండి బలవంతంగా విడివడి, తన రూమ్‌కు వచ్చి కొద్దిసేపు పడుకున్నాడు. ఏడు గంటలవుతుండగా లేచి స్నానం చేశాడు. డ్రెసప్ అవుతుండగా వచ్చింది రుబియా. కెంపురంగు సల్వార్ సూట్, చెవులకు కెంపులు పొదిగిన పెద్ద ఇయర్ రింగ్స్, మెడలో సన్నని చెయిన్‌కి కెంపుల లాకెట్, తయారవటంలో ఎప్పటిలాగే తన ప్రత్యేకతను చాటుకొంటూ వయ్యారంగా నిలబడింది.

"నీలేష్, తొందరగా తయారవు, మనం బయటికి వెళ్ళాలి"

"ఎక్కడికి?" నవ్వుతూ అడిగాడు.

"ఇప్పుడు బయటికి వెళ్ళి వస్తున్నాను, ఈ యూనివర్శిటీ ప్రెమిసెస్‌లోనే ఒక మసీదు వుంది. అక్కడి ముల్లా నిన్ను ఇస్లామ్‌లోకి కన్వర్ట్ చేయడానికి ఒప్పుకొన్నారు. అయామ్ వెరీ హేపీ టుడే" అంటూ ఎక్సైట్ అవుతూ మాట్లాడుతోందామె.

ఏం మాట్లాడాలో తెలియక అలాగే నిలబడ్డాడు నీలేష్.

"మాట్లాడవేం నీలేష్?"

"అది కాదు రుబియా..."

"ఏది కాదు?"

"ఇంత తొందరగా..."

"రాత్రి మన మధ్య జరిగినదానికి ఎంత తొందర పడితే అంత మంచిది."

"కానీ కొంచెం నిదానించు రుబియా."

"ఎందుకు?" బ్లాంక్‌గా చూసింది అతనివైపు.

"ప్లీజ్ రుబియా, ఒక్కసారి ఆలోచించు. మన ప్రేమకూ, పెళ్ళికి మత విషయాలు అడ్డురావు. నువ్వు నీ మతాన్ని ఆచరించవచ్చు. నన్ను కూడా నాకు నచ్చిన దారిలో నడవనియ్యి. అదే 'బాంబే' సినిమాలో లాగా. మణిరత్నం అని ఇండియాలో గొప్ప డైరెక్టర్, నీకు చూపిస్తాలే ఆ సినిమా... దీనివలన మనిద్దరమూ పోగొట్టుకొనేది ఏమీ లేదు" అన్నాడు.

"మరి నువ్వు రాత్రి నాతో అన్న మాటలు?" ఆమె ముఖమంతా కంది ఎర్రగా వుంది. కోపంతో గొంతు వొణుకుతోంది.

"నేను నీతో అన్న మాటలు నిజమే. నువ్వు బలవంతం చేస్తే ఇస్లామ్‌లోకి కన్వర్ట్ కావటానికి నాకేమి అభ్యంతరం లేదు. కానీ ఒక్కసారి విశాల దృక్పథంతో ఆలోచించు" అంటూ ఆగిపోయాడు. ఆమె కళ్ళ నిండా నీళ్ళు నిండి వున్నాయి. శరీరమంతా సన్నగా కంపిస్తూ వుంది. ఒక్కసారి అతనివైపు ఛీత్కారంతో చూసి వడివడిగా రూమ్‌లోంచి బయటికి పరిగెత్తింది. బిత్తరపోయాడు. 'రుబియా' అని అరుస్తూ ఆమె వెనకే బయటికి పరిగెత్తాడు. కానీ సిక్స్ నాట్ వన్ తలుపులు అప్పటికే ధడాలున మూసుకొన్నాయి.

* * *

ఆరోజు నుంచి రుబియా నీలేష్‌ని దాదాపు ఎరగనట్లే ప్రవర్తించింది. అతను ఎంత మాట్లాడాలని ప్రయత్నించినా ఆమె నుంచి ఏ రెస్పాన్స్ రాలేదు. చివరికి రూమ్ కూడా మార్పించుకొని గ్రౌండ్ ఫ్లోర్‌లో వేరే రూమ్ ఎలాట్ చేయించుకొంది. కాన్ఫరెన్స్ ముగిసే సమయం దగ్గర పడుతున్నది. నీలేష్‌కి పిచ్చెత్తినట్టు వుంది. ఎందుకు ఇలా జరిగింది అనుకుంటూ మధనపడసాగాడు. రుబియా లేకుండా క్షణం కూడా బతకలేడని తెలుసు. ఏం చేయాలి?

కాన్ఫరెన్స్ ఆ సోమవారం ముగుస్తుందనగా ఆదివారం నాడు యూనివర్సిటీ వారే స్వయంగా, పిరమిడ్స్ చూడాలనే వారందరికోసం ఓ ట్రిప్ అరేంజ్ చేశారు. పిరమిడ్స్‌ని దర్శించడమే భాగ్యంగా భావించే నీలేష్ ఈ ట్రిప్ మిస్ కాదలచుకోలేదు. ముందుగానే లేచి తయారయి వచ్చి బస్‌లో కూర్చున్నాడు. రుబియా కూడా గ్యారంటీగా వస్తుంది. తనకు తెలుసు. ఆమెను ప్రసన్నం చేసుకొనే అవకాశం లభిస్తే బాగుండు. టైమ్ గడుస్తోంది. రుబియా జాడ ఎక్కడా లేదు. తనమీద కోపంతో ట్రిప్ మిస్ చేస్తుందేమో అనుకుంటూ ఆదుర్దాపడసాగాడు.

కరక్టుగా బస్ బయలుదేరే సమయానికి హడావిడిగా వచ్చింది రుబియా. పరిచయమున్న ఆ గులా

బీల పరిమళం ఒక్కసారిగా మళ్ళీ అతన్ని మైమరిపించింది. అతను తేరుకునే లోపే, అతన్ని గమనించనట్లే ప్రవర్తిస్తూ, బస్సు వెనక సీట్లోకి వెళ్ళి అతనికి కనపడకుండా కూచుంది. బస్ బయలుదేరింది.

అలసటతో కళ్ళు మూసుకొన్నాడు నీలేష్. అతడు మళ్ళీ కళ్ళు తెరిచేసరికల్లా బస్సు ఆగివుంది. ఒక్కొక్కరే బస్సు దిగుతున్నారు. కరెక్టుగా సాయంత్రం ఆరు గంటలకు బస్ మళ్ళీ కైరో నగరానికి బయలుదేరుతుందని, అందరూ ఆ టైమ్‌కల్లా ఇదే పాయింట్‌కు చేరుకోవాలని, బస్ డ్రైవర్ అందర్నీ వచ్చీరాని ఇంగ్లీష్‌లో హెచ్చరించాడు. లోకల్ గైడ్ ఒకరిని అరేంజ్ చేసుకొని అందరూ ఉత్సాహంతో పిరమిడ్స్‌ని సమీపించారు. మానవుడు తన చరిత్రలో నిర్మించిన కట్టడాలలో ఇంత గంభీరమైనవి, వింతైనవి, ఆశ్చర్యాన్ని కలిగించేవి మరి ఇక లేవేమో. రెండు వేల సంవత్సరాల క్రితం ప్రాణంలేని శరీరాలను భద్రపరచడానికి కట్టిన పిరమిడ్స్ చూస్తున్నకొద్దీ ఏదో తెలియని గాఢ అనుభూతికి లోనయాడు నీలేష్. రుబియాను గమనించాడు. ఆమె కూడా ట్రాన్స్‌లో వున్నట్టు నడుస్తూ పరిసరాలు మరచిపోయినట్టు ప్రవర్తించసాగింది.

పిరమిడ్ ఆఫ్ మిన్‌కారె, పిరమిడ్ ఆఫ్ ఖాఫ్రె, పిరమిడ్ ఆఫ్ కుఫు, ఈ మూడు చాలా ఫేమస్ పిరమిడ్స్. అందులోకి వెళ్ళి ఆమూలాగ్రాలు తిలకించేసరికి వారికి సాయంత్రం అయింది. ఇక వాటి సమీపంలోనే ఒక కిలోమీటర్ దూరంలో వున్న స్పింక్స్ మిగిలిపోయింది. టైమ్ సరిపోదనుకుంటూ అందరూ వెనకకు బయలుదేరారు. కానీ నీలేష్, రుబియాలిద్దరూ మొండిగా అక్కడే నిలబడిపోయారు. వారిద్దరికీ స్పింక్స్ విగ్రహాన్ని చూడందే ట్రిప్ ముగియడం నచ్చలేదు. ఏదో అతీతమైన శక్తి వారిని స్పింక్స్ దగ్గరికి తీసుకువెళ్ళడానికి ప్రేరేపిస్తున్నది. మిగిలినవాళ్ళు వారిని వెనకకు రమ్మని ఎంతగా బ్రతిమాలినా వినక, వారిద్దరి మధ్యనున్న బేధాభిప్రాయాలను మరచి ఇద్దరూ ఒక్కసారే గైడ్‌ని పిలిచారు. ఇదే ఛాన్సుగా స్పింక్స్ దగ్గరకు తీసుకువెళ్ళి వివరాలు చెప్పడానికి అతను డబుల్ చార్జి డిమాండ్ చేస్తే ఒప్పుకొని ఇద్దరూ ముందుకు కదిలారు. రుబియాతో గడిపే అవకాశం ఇంత సులభంగా రావడంతో మనసులో ఎంతగానో సంతోషించాడు నీలేష్.

స్పింక్స్‌ని సమీపించేసరికి మసక చీకట్లు కమ్ముకుంటున్నాయి. పెద్ద బండరాళ్ళు, గ్రానైట్ శిల, సున్నపురాయి ఉపయోగించి గీజా అని పిలవబడే ప్రాంతంలో నిర్మించారు ఆ శిలా అద్భుతాన్ని. రెండు వందల నలభై అడుగుల పొడవు, అరవై ఆరు అడుగుల ఎత్తూ, ముఖ వైశాల్యమే పదమూడు అడుగులతో జంతువునూ, మనిషినీ కలిపి చెక్కారు. నీలేష్, రుబియాలిద్దరికీ వారిద్దరి మధ్యనున్న కోల్డ్‌వార్ గుర్తుకురాలేదు. ఒకరి దగ్గరగా ఒకరు వచ్చి చేతులు పెనవేసి విగ్రహాన్ని సమీపించారు. స్పింక్స్‌ని దగ్గరగా చూస్తున్నకొద్దీ వారు చేతలుడిగినట్టుగా అయిపోయి, మంత్రించినట్టుగా దాన్నే చూస్తూ నిలబడ్డారు.

చుట్టూ చీకటి ఆవరించింది. ఆకాశంలో చంద్రుడు అపుడే వెలుగును నింపుకుంటున్నాడు. వారు ముగ్గురు తప్ప అక్కడ మనుషుల అలికిడి అసలు లేదు. ఆ మసక వెలుతురులో వింతగానూ, భయం గొల్పేదిగానూ వున్న ఆ వాతావరణంలో స్పింక్స్ చుట్టూ తిరుగుతూ దీక్షగా గమనిస్తున్న నీలేష్, రుబియాలిద్దరూ ఏదో పోగొట్టుకున్న దాన్ని వెదుక్కుంటున్నట్టుగా వున్నారు.

సడన్‌గా ఒక్కసారి ఆగిపోయారు ఇద్దరూ. విగ్రహానికి ముందు భాగంలో, మెడకింద సరిగ్గా హృదయస్థానంలో తాపడం చేసి వుందొక పీటిక. పీటిక మీద చెక్కి వున్నాయి చిత్రంగా వున్న రెండు ఆడ, మగ ఆకారాలు. వాటి మధ్యలో ఒక పొడవాటి కత్తి. ఇదంతా గమనిస్తున్న గైడ్ ఒక్కసారిగా ఉలిక్కిపడ్డాడు. ఎందుకంటే ఎపుడూ లేనిది ఆ కత్తి నుంచి చిక్కటి ఎర్రటి రక్తం చుక్కలు చుక్కలుగా కిందికి జారుతున్నది. పాలిపోయినట్టు అయిపోయారు నీలేష్, రుబియాలు. వారి శరీరాల మీద నుంచి చెమట ధారాపాతంగా కారుతున్నది. ఊపిరి లేనట్టు గుడ్లు తేలేసి బిగుసుకుపోయినట్టు నిలుచున్నారు. అయినా గైడ్ తేరుకుని వారిని కొద్దిగా ఇవతలకి తీసుకువచ్చి కూర్చోబెట్టాడు. నీలేష్, రుబియాలిద్దరూ ఒకరి కళ్ళలోకి ఇంకొకరు చూసుకొని ఏదో భావం స్ఫురించినట్టు ఒక్కసారి నిశ్శబ్దంగా వుండిపోయారు.

**రెండు వందల నలభై అడుగుల పొడవు, అరవై ఆరు అడుగుల ఎత్తూ, ముఖ వైశాల్యమే పద మూడు అడుగులతో జంతువునూ, మనిషినీ కలిపి చెక్కారు. నీలేష్, రుబియాలిద్దరికీ వారిద్దరి మధ్య నున్న కోల్డ్‌వార్ గుర్తుకురాలేదు. ఒకరి దగ్గరగా ఒకరు వచ్చి చేతులు పెనవేసి విగ్రహాన్ని సమీపించారు.**

కొద్దిగా ధైర్యం చేసుకొని నోరు పెగల్చుకొని "నేను పుట్టి బుద్దెరిగినప్పటి నుంచి ఇలా ఎపుడూ జరగలేదు. ఈ ఆడ మగ శిల్పాలు కూడా నాకు సరిగా ఎపుడూ కనపడలేదు. ఏమిటిదంతా? మీరెవరు?" అని అడిగాడు గైడ్ వారిని.

* * *

క్రీ.పూ. రెండు వేల నాలుగు వందల సంవత్సరం. స్పింక్స్ విగ్రహం నిర్మాణ దశలో వుంది. దేశం నలుమూలల నుంచి కొన్ని వేలమంది రైతులు, బానిసలు అక్కడికి రప్పించబడ్డారు. కొంతమంది పర్వతాల నుంచి పెద్దపెద్ద రాతి బండలను తవ్వి తీస్తే మరికొందరు వాటిని దుంగల మీదకి ఎక్కించి లాగుతుంటే ఇంకొందరు బండల్ని మలచి వాటి వాటి స్థానాల్లో అమర్చుతున్నారు. సాధ్యమయినంత ఎక్కువ పని రాబట్టుకోవటానికి సైనికాధికారులు వారిని కమ్చీలతో బాదటం చాలా సాధారణ విషయం. ప్రధాన శిల్పి ఇమ్‌తోహెప్ కూడా సైనికుల అదుపు ఆజ్ఞలతో పని చేయాల్సిందే. పనులు ఎంత చురుకుగా సాగించినా వారికి అతనిపై దయలేదు. ఒకనాడు చక్రవర్తి, అందాలరాశి అయిన తన కుమార్తె ఐరిస్‌ని వెంటపెట్టుకొని ఆ ప్రదేశానికి వచ్చాడు. ఇమ్‌తోహెప్‌తో సహా సైనికాధికారులందరూ రథం దగ్గరకు పరిగెత్తుకుంటూ వచ్చారు. ఎంతలో నల్లటి గ్రానైట్ శిల్పంలా మెరుస్తున్న ఇమ్‌తోహెప్ మీద రాకుమార్తె ఐరిస్ చూపులు నిలిచాయి.

ఆరోజు రాత్రి రాకుమార్తె పరిచారిక అతనిని వెదుక్కొంటూ వచ్చింది. ఆమె అందించిన సమాచారం అతనిని దిగ్భ్రాంతిలో ముంచివేసింది. మరునాటి రాత్రి పరిచారిక వేషంలో ప్రత్యక్షమయిన రాకుమారిని చూసి అతని నోట మాట రాలేదు.

"ఇదేమిటి. మీరు ఇలా..." తడబడ్డాడు శిల్పి.

"నీ ప్రేమకై వచ్చాను శిల్పీ, నేను నీ పాదదాసిని. దయచేసి నన్ను కాదనకు" బేలగా చూసిందామె.

ఆమె ప్రేమకు కరిగిన శిల్పి ఆమెను కాదనలేకపోయాడు. ఆరోజు రాత్రి వారు స్పింక్స్ దగ్గరే గడిపారు. జీవితంలో అర్థం వెతుక్కున్నారు. కానీ విధి వక్రించింది. వారి రహస్యం దాగలేదు. రాజభటులు విషయాన్ని చక్రవర్తికి చేరవేస్తే ఆగ్రహోదగ్రుడైన చక్రవర్తి మరణ శాసనం వినిపించాడు. శిల్పిని పట్టి బంధించి ఒక్కరోజు ఆలస్యం కాకుండా చంపమన్నాడు. విషయం గ్రహించిన శిల్పి సమయాన్ని వృధా చేయలేదు. స్పింక్స్ హృదయభాగంలో తమ రూపాల్ని చిన్న ఆకారాల్లో మలచి మధ్యలో పొడవాటి కరవాలాన్ని సింబాలిక్‌గా విచిత్రంగా మలిచాడు. టైమ్ గడిచింది.

తెల్లవారుఝామున మూడు గంటలకు శిల్పిని బంధించి స్పింక్స్ విగ్రహ సమీపంలోనే పొడవాటి కరవాలంతో గుండెల్లో పొడిచి రాజాజ్ఞను నెరవేర్చారు రాజభటులు.

అదే సమయంలో అంతఃపురంలో నుంచి పెనుకేక వినవచ్చింది. పరిచారికలందరూ లోపలికి పరిగెత్తేసరికి రక్తపు మడుగులో అస్తవ్యస్తంగా పడివుంది రాకుమారి. పొడవాటి గాజు కూజా ముక్క ఆమె గుండెల్లో లోతుగా దిగబడి వుంది.

* * *

రుబియా అప్రయత్నంగా తన గుండెల మధ్య తడుముకుంది. నీలేష్ కూడా తన హృదయం మీద చేతులుంచుకొని గట్టిగా నొక్కుకుంటూ ఆమెవైపు చూశాడు. వారిద్దరి జీవితాలతో ముడిపడి, వారిద్దరికి మాత్రమే అవగతమైన ఆ మహోన్నత విషయం వారిని సంభ్రమాశ్చర్యాలతో ముంచివేసింది. ఇద్దరూ గాఢంగా కౌగిలించుకున్నారు. అప్పుడు సమయం తెల్లవారుఝామున మూడు గంటలు కావస్తోంది. విషయం అర్థం అయీ అవకుండా వుండడంతో విస్మయంతో దూరంగా నిలబడి వుండిపోయాడు గైడ్.

కాన్ఫరెన్స్ ముగింపు ఉత్సవం జరుగుతోంది. పాకిస్తాన్ నుంచి వచ్చిన రుబియా, భారత్ నుంచి వచ్చిన నీలేష్ పూలదండలతో స్టేజి మీద ప్రత్యక్షమయ్యారు. కాన్ఫరెన్స్ ప్రెసిడెంట్ వారిని అభినందిస్తూ, మన కాన్ఫరెన్స్ సక్సెస్ అయింది అనటానికి ఇంత కంటె ప్రూఫ్ వేరే అవసరం లేదు. "కుల మత భేదాలకు అతీతంగా, విశ్వజనీనమైన ప్రేమను తరతరాలుగా కాపాడి, దాని ద్వారా సుఖశాంతులతో మానవుడు ఈ భూమి మీద వర్ధిల్లాలి. ఇందుకు ప్రతీకగా నిలిచినవారు పాకిస్తాన్ దేశస్థురాలు రుబియా, భారత్‌కు చెందిన నీలేష్‌చంద్ర, "గివ్ దెమ్ బిగ్ హ్యాండ్" అన్నాడు. హాలంతా చప్పట్లతో మార్మోగింది. ☆